దానిష్ సిద్ధిఖీకి మరో పులిట్జర్ పురస్కారం..

వాషింగ్టన్ : భారత్‌లో కరోనా మరణ మృదంగంపై తీసిన చిత్రాలకు గాను భారత ఫొటోగ్రాఫర్ దానిష్ సిద్ధిఖీకి ప్రతిష్టాత్మక పులిట్జర్ పురస్కారం మరోసారి దక్కింది. ఆఫ్ఘనిస్తాన్, తాలిబన్ దాడుల్లో రాయిటర్ ఫొటోగ్రాఫర్ దానిష్ సిద్ధిఖీ గత ఏడాది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరణానంతరం ఆయనకు ఈ పురస్కారం దక్కింది. దానిష్ పులిట్జర్ పురస్కారానికి ఎంపిక కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. 2018లో మయన్మార్‌లోని రోహింగ్యా శరణార్థుల ఫొటోకు తొలి పులిట్జర్ అందుకున్నారు. జర్నలిజమ్, పుస్తకాలు, నాటకం, సంగీతరంగాల్లో 2022 సంవత్సరానికి గానూ పులిట్జర్ ప్రైజ్ విజేతలను సోమవారం ప్రకటించారు. ఇందులో ఫీచర్ ఫొటోగ్రఫీలో దానిష్ సిద్ధిఖీ, అద్నన్ అబిదీ, సన్నా ఇర్షాద్, అమిత్ దవేలను విజేతలుగా ప్రకటించారు. భారత్‌లో కొవిడ్ మరణాలపై వీరు తీసిన చిత్రాలకు గానూ ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. కరోనా మహమ్మారి సెకండ్ వేవ్‌లో ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో ఢిల్లీలో ఒకేసారి అనేకమంది మరణించడంతో పలు శ్మశాన వాటికల్లో సామూహిక అంత్యక్రియలు చేపట్టారు. అందుకు సంబంధించి సిద్ధీఖీ తీసిన ఫొటోలు అప్పట్లో సంచలనంగా మారాయి. ఆ ఫొటోలు ఎంతోమంది హృదయాలను కదలించాయి. ఎకానమిక్స్, మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేసిన సిద్ధిఖీ తొలుత పలు టీవీ చానల్స్‌లో కరస్పాండెంట్‌గా పనిచేశారు. 2010లో రాయిటర్స్ సంస్థలో ఫొటో జర్నలిస్టుగా చేరారు. ఆ సంస్థ తరపున దేశ, విదేశాల్లో అనేక సంచలన వార్తలను కవర్ చేశారు. హాంకాంగ్ అల్లర్లు, రోహింగ్యా ఆందోళనలకు సంబంధించిన ఫొటోలు తీశారు. గతేడాది ఆఫ్ఘన్‌లో ప్రభుత్వ దళాలు, తాలిబన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని చిత్రీకరించేందుకు వెళ్లిన ఆయన విధి నిర్వహణలోనే తాలిబన్ కాల్పుల్లో మరణించారు. ఓ వార్తాపత్రిక పబ్లిషర్ జోసెఫ్ పులిట్జర్ పేరు మీదుగా కొలంబియా యూనివర్శిటీ 1917 నుంచి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తోంది.

కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా రాజీనామా చేయాలి : ఎస్కేఎం డిమాండ్

న్యూఢిల్లీ : కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా రాజీనామా చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) డిమాండ్ చేసింది. లఖింపూర్ ఖేరీ టికునియా హత్య కేసులో ఆశిష్ మిశ్రా మోను, అతని సహచరుల బెయిల్ కూడా తిరస్కరించినట్టు తెలిపింది. ఆశిష్ మిశ్రా సహచరుల బెయిల్ దరఖాస్తును కొట్టివేయడాన్ని ఎస్కేఎం స్వాగతిస్తుందని పేర్కొంది. కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ప్రవర్తనపై కోర్టు వ్యాఖ్యానించిన తర్వాత, ఆయన మంత్రిగా కొనసాగడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం ఎస్కేఎం నేతలు దర్శన్ పాల్, హన్నన్ మొల్లా, జగ్జిత్ సింగ్ దల్లేవాల్, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, శివకుమార్ శర్మ (కక్కా జీ), యుధ్వీర్ సింగ్, యోగేంద్ర యాదవ్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. లఖింపూర్ ఖేరీ హత్య కేసులో ప్రధాన నిందితుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా సహచరుల బెయిల్ దరఖాస్తులను అలహాబాద్ హైకోర్టు కొట్టివేయడాన్ని ఎస్కేఎం స్వాగతిస్తుందని తెలిపారు. కోర్టు ఆదేశంలో హోంశాఖ మంత్రి వ్యవహారశైలిపై చేసిన వ్యాఖ్యల తర్వాత అజయ్ మిశ్రా తేని మంత్రి పదవిలో కొనసాగడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. ఆశిష్ మిశ్రా బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత న్యాయ చక్రం సరైన దిశలో తిరగడం ప్రారంభించిందని ఈ ఉత్తర్వు ఆశాజనకంగా ఉందని తెలిపారు.

అంకిత్ దాస్, శశుపాల్, సుమిత్ జైస్వాల్, లవకుష్‌ల బెయిల్ దరఖాస్తులను అలహాబాద్ హైకోర్టులోని లక్నో డివిజన్ బెంచ్‌లో జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ తిరస్కరించారు. నిందితులు చేసిన వాదనలన్నింటినీ తోసిపుచ్చిన హైకోర్టు, నిందితుల రాజకీయ పలుకుబడిని ఎత్తిచూపుతూ, అటువంటి పరిస్థితిలో సాక్ష్యాధారాలను ధ్వంసం చేసి సాక్షులపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొందని తెలిపారు. అంతే కాదు జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ తన ఆర్డర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా టెనీ ప్రవర్తనపై ఘాటైన వ్యాఖ్య చేశారు. "ఈ సంఘటన జరగకపోయేది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వ్యాఖ్యలు వల్లే జరిగింది. చాలా మంది అమాయకుల ప్రాణాలు పోయాయి. అత్యంత క్రూరమైన, అనాగరికమైన, భయంకరమైన, అమానవీయమైన రీతిలో ఘటన జరిగింది" అని పేర్కొందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ కూడా ఈ కేసులో పెద్ద కుట్రగా భావించి అదే బాట పట్టడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయమని తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా మొదటి రోజు నుంచి ఈ మారణకాండకు సూత్రధారి అజయ్ మిశ్రా టేని అని పేర్కొంటోందని, ఇప్పుడు హైకోర్టు ఈ

వ్యాఖ్యల తర్వాత మంత్రి మండలిలో మంత్రి టేని కొనసాగడం సబబు కాదని పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, దాని న్యాయవాద బృందం న్యాయవాదులు శశాంక్ సింగ్, అమన్ ఖవాజాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆశిష్ మిశ్రా బెయిల్ పిటిషన్‌ను పున్నపరిశీలించేటప్పుడు కూడా కోర్టు ఈ వాస్తవాలన్నింటినీ పరిగణిస్తుందని భావిస్తోన్నామన్నారు.

ఎమ్‌సీ పర్గాయిన్, ఎలుసింగ్ మేరులకు పీసీసీఎఫ్‌గా పదోన్నతి

- ఎస్.రమేశ్, బి.ప్రభాకర్, డి.భీమాలకు సీసీఎఫ్‌గా ప్రమోషన్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఐదుగురు అటవీశాఖ ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులను కల్పించింది. ఈ మేరకు జీవో నెంబర్ 1000, 1003లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ జారీ చేశారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారులు మోహన్‌చంద్ర పర్గాయిన్, ఎలుసింగ్ మేరుకు పీసీసీఎఫ్ ర్యాంకు పదోన్నతి లభించింది. 2004 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారులు ఎస్.రమేశ్, డాక్టర్ బి.ప్రభాకర్, డి.భీమా చీఫ్ కన్వరేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా పదోన్నతి పొందారు.

హంతకుడు మోబిన్‌ను కఠినంగా శిక్షించాలి

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టాలి : పౌర హక్కుల సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

బిల్లిపురం నాగరాజు హత్య ముమ్మాటికి పరువు హత్యేనని తెలంగాణ పౌర హక్కుల సంఘం అభిప్రాయపడింది. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేయాలనీ, హంతకుడు మోబిన్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. తమకు రక్షణ కల్పించాలంటూ నాగరాజు,ఆశ్రీన్ జంట దరఖాస్తు చేసుకున్నప్పటికి పోలీసులు స్పందించలేదని పేర్కొంది. ఆశ్రిన్‌ను అన్ని విధాల ఆదుకోవాలనీ, మత విద్వేషాలకు తావివ్వారాదని కోరింది. ప్రేమ వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్ఎస్ఎస్‌లో పౌరహక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ హరగోపాల్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, ఎన్ నారాయణరావు, నగర అధ్యక్షులు పి ఎం రాజు తదితరులు విలేకర్లతో మాట్లాడారు. ఆశ్రీన్ కుటుంబం కుదిర్చిన వ్యక్తిని కాదని నాగారాజును పెండ్లి చేసుకున్నదనే అక్కసు పెంచుకున్న మోబిన్ పథకం ప్రకారమే హత్య చేశాడనేది తమ నిజనిర్ధారణలో తేలిందన్నారు. ఏడేండ్లుగా ప్రేమించుకుంటున్నా ఇంట్లో వాళ్లను ఒప్పించి పెండ్లి చేసుకోవాలని ఇంత కాలం భావించారని ఇంట్లో అంగీకరించని కోరగా ఆ జంట ఒక్కటైందని పేర్కొన్నారు. ప్రమాదాన్ని పసిగట్టి రహస్యంగా బతుకుతున్నా... వెతికి వెతికి పథకం ప్రకారం చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. మోబిన్ ఇంట్లో పెత్తనాన్ని, ఆధిపత్యాన్ని చెలాయిస్తూ పూర్తి కుటుంబంపై దాడి చేస్తూండేవాడని గుర్తు చేశారు. మోబిన్‌ను మొదటి నుంచి వ్యతిరేకిస్తూ చెల్లెల్ని భౌతికంగా దెబ్బలు కొట్టి హింసించారని చెప్పారు. తల్లిదండ్రులను కూడా మానసికంగా వేదనకు గురి చేస్తున్నాడని తెలిపారు. తను కుదిర్చిన సంబంధం కాదనడమే కాకా వేరే మతస్థుడైన దళితున్ని పెండ్లి చేసుకోవడం వల్ల తమ పరువు పోయిందని బహిరంగంగా చెప్పేవాడని అన్నారు. పరువు హత్యకు పాల్పడటం ద్వారా పరువు తిరిగి పొందారా? అంటూ ఆశ్రిన్ ప్రశ్నిస్తున్నదని తెలిపారు. మతాంతర, కులాంతర వివాహాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి హత్యలు జరిగినప్పటికీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ ఆకాంక్షలను నిలబెట్టడం ప్రభుత్వ బాధ్యత, దాన్నుంచి సర్కారు తప్పుకుంటున్నదని చెప్పారు. ఇలాంటి వివాహాలకు ఆర్థిక సాయం అందించడం వరకే ఆలోచించి వారి రక్షణను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈనేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు.

జిమ్నాసైడ్-2022కు గురుకుల విద్యార్థులు

- అభినందనలు తెలిపిన మంత్రి కొప్పుల అభినందనలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఫ్రాన్స్‌లో జరుగనున్న జిమ్నాసైడ్–2022 కు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీకి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిండి అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థిని ఎన్.మాయావతి 100మీటర్ల పరుగు పందెంలో పాల్గొంటారనీ, షేక్ పేట అథ్లెటిక్స్ అకాడమీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న రవికిరణ్ జావెలిన్ త్రో,మొదటి సంవత్సరం విద్యార్థిని కె.ప్రణయ ట్రిపుల్ జంప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 14 నుంచి ఫ్రాన్స్ లోని నార్మండిలో నిర్వహించే అంతర్జాతీయ పాఠశాలల సమాఖ్య, ప్రపంచ పాఠశాలల జిమ్నాసైడ్ –2022 పోటీలు జరగనున్నాయి. ఎస్సీ గురుకులాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఆ పోటీలకు ఎంపికకా వటం అభినందనీయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. అలాగే, చింతకుంట వాలీబాల్ అకాడమీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న లావణ్య కజకిస్థాన్ లో ఈ ఏడాది జూలైలో జరిగే అండర్–20 ఏషియా వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారని గుర్తుచేశారు.

గ్రూప్-1కు 66,553 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్–1 పోస్టులకు ఆన్‌లైన్‌లో 66,553 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతనెల 26న 503 పోస్టుల భర్తీకి తెలంగాణ తొలి గ్రూప్–1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తుల సమర్పణకు తుదిగడువు ఈనెల 31 వరకు అవకాశమున్నదని పేర్కొన్నా రు. వన్‌టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)కు సంబంధించి కొత్తగా 95,518 మంది, సవరణ చేసుకున్న వారు 2,02,004 మంది కలిపి 2,97,522 మంది అభ్యర్థులు పూర్తి చేసుకున్నారని వివరించారు.

BEFORE THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYDERABAD BENCH
COMPANY PETITION
CONNECTED WITH CA (A) Merger & Amalgamation:8/230/HDB/2022
In the matter of the Companies Act, 2013
And
In the matter of Section 232 read with Section 230 of the Companies Act, 2013 and other applicable provisions of the Companies Act, 2013
And
In the matter of Scheme Amalgamation of M/s. Geofast Flour MillsPrivate Limited (Amalgamating/Transferor Company)withM/s. Geofast Industries(India) Limited (Amalgamated/Transferee Company) and their respective Shareholders and Creditors.
M/s Geofast Industries (India) Limited, CIN: U24211TG2006PLC050937
'GEO HOUSE', Plot No.21B, Block N0.43, Auto Nagar, Hyderabad - 500 070, Telangana
...Transferee Company
and
M/s Geofast Flour Mills Private Limited, CIN: U15310TG2014PTC093250
'GEO HOUSE', 1st Floor,Plot No.21B, Block N0.43, Auto Nagar, Hyderabad - 500 070, Telangana
...Transferor Company
NOTICE OF HEARING OF THE PETITION
A petition under section 230to 232 of the Companies Act, 2013, (the **"Petition"**) seeking an Orderfor Scheme of Amalgamation ofM/s. Geofast Flour Mills Private Limited(Amalgamating/Transferor Company) with M/s. Geofast Industries (India) Limited (Amalgamated/Transferee Company)was presented by Counsel ofPetitioner andthe said petition isfixed for hearing before Hyderabad bench of National Company Law Tribunal on 08thDay of June 2022.
Any person desirous of supporting or opposing the said petition should send to Mr.Pavan Kankani, counsel for the petitioner, notice of his intention, signed by him or his advocate, with his name and address, so asto reach the counsel of petitioner not later than 21 days from the date ofadvertisement. Where he seeks to oppose the petition, the grounds ofopposition or a copy of his affidavit shall be furnished with such notice.
A copy of thepetition will be furnished by the undersigned to any person requiring the same onpayment of the prescribed charges for the same.
Place : Hyderabad
Date : 10/05/2022
SD/-
Counsel of Applicant
Pavan Kankani
(Practicing Company Secretary)
Address:#302, City Centre, 3-6-140/A,Above Bata, Himayathnagar, Hyderabad, Telangana - 500029

SURYALAKSHMI
SURYALAKSHMI COTTON MILLS LIMITED
Growing income from operations, with realigned strategies
STATEMENT OF AUDITED RESULTS FOR THE QUARTER/YEAR ENDED 31/03/2022
Continuing Operations
(Y-o-Y)
Revenue 60% | EBIDTA 86% | PBT* 10552% | EPS* 10390%

(లక్షలలో రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	మూగిసిన 3 నెలలకు 31.03.2022	మూగిసిన సంవత్సరానికి 31.03.2022	మూగిసిన సంవత్సరానికి 31.03.2021	మూగిసిన 3 నెలలకు 31.03.2021
		ఆడిటీకరించినది	ఆడిటీకరించినది	ఆడిటీకరించినది	ఆడిటీకరించినది
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	24,792.13	78,349.91	4,8848.19	18,939.15
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బకాయిలకు ముందు)	1,618.55	4,474.77	(1,173.83)	924.57
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బకాయిల తరువాత)	1,621.15	4,995.08	(47.79)	2,036.29
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బకాయిల తరువాత)	1,097.43	3,437.00	(33.96)	1,453.75
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బకాయిల తరువాత)	(2,950.96)	(3,415.35)	(248.19)	(545.50)
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం(+)/నష్టం(-) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బకాయిల తరువాత)	(1,853.53)	21.65	(282.15)	908.25
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(1,863.63)	37.52	(291.46)	909.20
8	చెల్లించిన ఈక్విటీ షేర్ మూలధనం (ముఖ విలువ-రూ.10/-)	1,880.53	1,880.53	1,667.23	1667.23
9	రిజర్వులు (గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయింది)	21,527.39			
10	ఈక్విటీ షేర్ ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) రూ.లలో				
	(ఎ) కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు (బేసిక్)	6.54	20.58	(0.20)	8.72
	(ఎ) కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు (డైల్యూటెడ్)	5.84	18.28	(0.20)	8.72
	(బి) నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	(17.57)	(20.45)	(1.49)	(3.27)
	(బి) నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (డైల్యూటెడ్)	(15.69)	(18.16)	(1.49)	(3.27)
	(సి) కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (బేసిక్)	(11.04)	0.13	(1.69)	5.45
	(సి) కొనసాగుతున్న& నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (డైల్యూటెడ్)	(9.86)	0.12	(1.69)	5.45

* కొనసాగుతున్న ఆపరేషన్ల పై

గమనికలు :

1) 31 మార్చ్, 2022తో ముగిసిన త్రైమాసికం/సంవత్సరానికి పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 మే, 2022న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమితమైన సమీక్షను నిర్వహించారు.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్లు: www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalakshmi.com పై అందుబాటులో ఉన్నాయి.

3) పవర్ ప్లాంట్ నుండి నిలిచిపోయిన ఆపరేషన్ నుండి నష్టం అనునది సంవత్సరానికి ఛార్జ్‌చేసిన టర్న్‌లోనిపై తరుదుగల మరియు వడ్డీతోకలిపి ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
పారితోష్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది : 10-05-2022

SURYALAKSHMI COTTON MILLS LIMITED
Regd. office : Surya towers, 6th Floor, 105 S.P Road, Secunderabad - 500003. | **Ph.:**040-27819856 / 27885200
email : slcmltd@suryalakshmi.com | **website** : www.suryalakshmi.com | **CIN -** L17120TG1962PLC000923

ఐడిఎఫసి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫసి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హార్డింగ్స్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel: +91 44 4564 4000 | Fax : +91 44 4564 4022
IDFC FIRST Bank

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఎప్పటికీ, క్రింది సంతకందారు ఐడిఎఫసి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫసి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) యొక్క అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడి మొత్తాలు చెల్లించు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేశారు.
రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన ఆస్తుల యొక్క వివరణ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు బాకీపడిన మొత్తం(రూ.)	స్వాధీనంలోకి తీసుకున్న తేదీ & రకం
28339446 & 35031532	1. బండారి అంతయ్య 2. బండారి సర్దమ్మ	పసుమముల గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం (గతంలో హయత్‌నగర్ రెవెన్యూ మండలం పరిధి), పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి (గతంలో పసుమముల గ్రామపంచాయతీ పరిధి), రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పరిధి, ఎస్.ఆర్.ఓ. పెద్ద అంబర్‌పేట్ వద్దగల శ్రీరామ్ నగర్ యొక్క సర్వే నెం.లు 445, 446, 447, 448/1 మరియు 448/2 కలిగిన లేఔట్‌కుగాను 150చ.గ.లు లేదా 125.415చ.మీ.లకు సమానమైన ప్లాట్ నెం. 231 సదరన్ పార్ట్‌గల ఖాళీ స్థల కలిగిన ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 237, **పడమర:** 30 అ.వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 231 సదరన్‌పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నెం. 232	27-11-2021	Rs. 12,37,021.47/-	07.05.2022 భౌతికంగా స్వాధీనం
12771899	1. ఏరుపుల రవి 2. ఏరుపుల హరినాథ్	గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్-ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మండలం, బహదూర్‌గూడ గ్రామం వద్దగల 125చ.గ.లు లేదా 104.51చ.మీ.ల విస్తీర్ణపు ఇంటి నెం. 3-4-170 కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, పడమర: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: 25అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇల్లు.	30-06-2021	Rs. 6,47,686.74/-	07.05.2022 లాంఛనప్రాయ స్వాధీనం

ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సమస్త ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫసి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫసి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి చెల్లించు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫసి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫసి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

తేది: 07-05-2022
ప్రదేశం: హైదరాబాద్

యూనియన్ బ్యాంక్ Union Bank of India
స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్ - 500095.
Tel: 040-24683310 Email: bm1204@unionbankofindia.com

అమ్మకం సమాచారం తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6))

వారికి: రుణగ్రహీత : మెసర్స్ రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ (కర్నూలు డివిజన్) ఇం.నెం. 51/971-ఎ, ఎస్‌బిఐ కాలనీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్- 518001.
మెసర్స్ రామకృష్ణ బిలిఫ్రూనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇం.నెం. 51/971-ఎ, ఎస్‌బిఐ కాలనీ, కర్నూలు, ఆంధ్రప్రదేశ్- 518001.
డైరెక్టర్లు/భాగస్వాములు/ సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/ తనఖాదారులు: శ్రీ వి రవికుమార్, తండ్రి అనంత కృష్ణ, ఫ్లాట్ నెం. 601, 601ఎ, పావని ఎస్టేట్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. శ్రీమతి వి రాజేశ్వరి భర్త వి. రాఘవేంద్ర ఇం.నెం. 51/971-ఎ, ఎస్‌బిఐ కా